

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 262 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 18, ఆగస్టు 2025 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# దేశ భవిష్యత్‌కు భద్రతెవరు?

దేశ ప్రగతికి దాతృలెవరు

దేశంలో ప్రధాన చర్చగా మారిపోయిన మోడీ.... రాహుల్ ....రాజకీయం

మోడీదేమో దేశ నాశనం రాహుల్ దేమో దేశ పోరాటం

రాజకీయాల్లో నిజాయితీని కనపరుస్తున్నది ఎవరు

అప్పుల దేశాన్ని ఆదర్శమంటున్నారు అంతకన్నా సిగ్గుకరమేముంది

దేశం దివాలా తీయడానికి ప్రధాని మోడీ కారణం కాదా!

దేశ రాజకీయ పార్టీలు వేరు దేశ భవిష్యత్తు వేరు

దేశ ప్రగతిని దేశ భవిష్యత్తును అప్పుల పాలు చేస్తున్నారు.

ప్రచారాలతో పబ్బం కడుపుకోవడం మినహా దేశానికి ఒరుగబెట్టిందేంటి.

అధికారికంగా 196 లక్షల కోట్ల అప్పుకు చేరిన భారతదేశం.

2025-2026 సంవత్సరానికి గాను15 లక్షల కోట్ల అప్పు చేసింది : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశ రాజకీయాల్లో భవిష్యత్తు అనే పదం ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిందని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు.అన్ని వైపులా దేశం నాశనమైపోతుండడంతో దేశ ప్రగతిని కాపాడుకోవడానికి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాజకీయాలపై ఒక్కసారిగా దూకుడు పెంచారన్నారు.భారతదేశ రాజకీయాలు ఇప్పటివరకు ఒక్కసారి అధికార పదవిని అనుభవించని రాహుల్ గాంధీ బిజెపి కుట్రలోని భాగమైన విదేశీయులనే ముద్ర వేసుకొని బాధను భరిస్తున్నప్పటికిని దేశ భద్రత దేశ ప్రగతి కోసం దేశ భవిష్యత్తును నిర్మించాలని తీవ్రమైన తాపత్రయ పడుతున్నారన్నారు.దేశ సంపదను దోచి ధనవంతులకు పెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని కూలదోయాలని పిలుపునిచ్చారు.దేశాన్ని రక్షించుకోవడంలో మేధావులు పూర్తిగా విఫలమైనరన్నారు.నాశనాన్ని కూడా గొప్పదనంగా భావించే మేధావులు మన దేశంలో ఉన్నందుకు సిగ్గుతో తలవంచుకోవాలన్నారు. రాజకీయాలు వేరు రాజకీయ పార్టీలు వేరు దేశ ప్రగతి వేరు దేశ భవిష్యత్తు వేరు అనే సంగతిని మేధావులు పసిగట్టకుండా దేశం ఏమైపోయినా పర్వాలేదు మాకు మాత్రం మా నాయకుడు చల్లగా ఉంటే చాలనే దుర్మార్గపు రాజకీయాలకు ఇప్పటికీ ప్రభావితులైతున్నందుకు మేధావులకు దేశభక్తిపై ఏమాత్రం గౌరవం లేదన్నారు.ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఒకడేమో రాజకీయాలకు పనికిరాడని మరొకడెమో పరాయి దేశస్తుడని ఇంకొకడు ఏమో రాజకీయ


- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్








## చలో గచ్చిబౌలి లిడ్‌క్యాప్ భూముల ఆక్రమణలను అడ్డుకుందాం


### పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

ఉస్మానియా యూనివర్సిటీ రాంరెడ్డి డిస్టెన్స్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో లిడ్‌క్యాప్ భూముల ఆక్రమణలపై సమీక్ష సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆరేపల్లి రాజేందర్ అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా మాన్య పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. తన ప్రసంగంలో మందకృష్ణ మాదిగ అన్నారు. “చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెన్నేటి కృష్ణప్రసాద్ ఐఎస్ గారిని ఎండి గా నియమించి, మాదిగల ఆర్థికాభివృద్ధి కోసం ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 5,000 ఎకరాలు లిడ్‌క్యాప్ పరిశ్రమల కోసం కేటాయించారు. కానీ గత ప్రభుత్వాలు ఆ భూములను ప్లేగ్రౌండ్లు, స్మశానాలు, రైతు వేదికలు వంటి వాటికి ఉపయోగించాయి. చేవెళ్ల డిక్లరేషన్ లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే ఆ

- మిగతా 2లో..



## వివాహ వేడుకలో డాక్టర్ బరిగెల శివ

నాచారం (జై భీమ్ న్యూస్)

హైదరాబాద్,నాచారం శ్రీ పళని కన్వెన్షన్,పీర్జాదిగూడ లో జరిగిన ఉప్పల్‌లో 17 ఆగస్టు 2025, ఆదివారం నాడు జరిగిన చి.ల.సౌ. సింధూరా చి. శ్రీహరి గౌడ్ వివాహ మహోత్సవానికి జై భీమ్ సంస్థల ఫౌండర్ )#చైర్మన్ డాక్టర్ బరిగెల శివ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. డాక్టర్ శివ మాట్లాడుతూ “వివాహం అనేది పవిత్రమైన బంధం.ఈ కొత్త దాంపత్య జీవితం ఆనందం, సుఖసంతోషాలు, సుభిక్షతలతో నిండిపోవాలని మనసారా కోరుకుంటున్నాను” అని ఆశీర్వచనాలు అందించారు. వధూవరుల కుటుంబ సభ్యులు,స్నేహితులు, ఆత్మీయులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేశారు.

## ఉస్మానియాకు సీఎం రేవంత్ రెడ్డి

### ఓయూలో జరిగే సమావేశానికి సీఎంకు ప్రత్యేక ఆహ్వానం

2



## తెలంగాణ సీఎస్ రేసు హాట్ టాపిక్

3



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# దేశ భవిష్యత్‌కు భద్రతెవరు ?

మొదటి పేజీ తరువాయి

ఓనమాలు నేర్చుకుంటున్నాడని ఎవ్వని ఇష్టం వచ్చినట్టు వాడు మాట్లాడుతున్నప్పుడు దేశ ఓట్లను దొంగిలిస్తూ అడ్డదారిలో అధికారంలోనికి రావడం దేశద్రోహం కాదా అంటూ ప్రశ్నించారు.బ్రతికున్న మనుషుల్ని చనిపోయినట్లుగా చిత్రీకరించడం ప్రపంచ చరిత్రలో ప్రథమంగా చూస్తున్నామన్నారు.ఓట్ల సంపాదన కోసం రాజకీయాలను భూపాతాళంలోనికి దిగజార్చేవిధంగా సాంకేతిక ఎన్నికలపై ఆధారపడి ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకుంటూ జాతీయత అనే పేరు మీద భారతదేశ ముఖచిత్రాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నారన్నారు.దేశంలో పెరిగిపోయిన దాడులకు, దేశంలో పెరిగిపోయిన నిరుద్యోగ వ్యవస్థకు,దేశంలో పెరిగిపోయిన ఆర్థిక అప్పుల భారానికి, దేశంలో పెరిగిపోయిన మతకల్లోలాల దాడులకు, దేశంలో పెరిగిపోయిన రాజకీయ విధ్వంసాలకు, దేశంలో పెరిగిపోయిన అక్రమ ఎన్నికల నియమావళికి, దేశంలో పెరిగిపోయిన బలవంతపు అక్రమ కేసులకు,దేశంలో పెరిగిపోయిన అక్రమాస్తుల దోపిడీదారులు దేశంలో పెరిగిపోయిన ప్రభుత్వ వ్యవస్థల నిర్వీర్యం, దేశంలో పెరిగిపోయిన ఆడవాళ్ళపై అదాయిత్యాలు,దేశంలో పెరిగిపోయిన మానభంగాలు, దేశంలో పెరిగిపోయిన రేపు కేసులు, దేశంలో పెరిగిపోయినా రైతులపై దాడులు ,దేశంలో పెరిగిపోయిన ప్రజాస్వామ్య వాదులపై అణిచివేత, దేశంలో పెరిగిపోయిన జర్నలిస్టులపై దాడులు, దేశంలో పెరిగిపోయిన సామాన్యులపై మతోన్మాదుల మారణాయుధాల దాడులు,ఇలా వర్ణించుకుంటూ పోతే 11 సంవత్సరాలలో ప్రపంచ దేశాల్లోని భారతదేశ ముఖ చిత్రం ఒకరకంగా చెప్పాలంటే కన్నీరు పెట్టుకుని దీనస్థితికి దిగజారిపోయిందన్నారు.భజనకు కూడా ఒక హద్దుండాలని దేశం నాశనం అయిపోవడాన్ని కూడా భజన కోసం వాడుకోవడం కళ్లారా చూస్తున్నందుకు ఎంతో వేదన కలుగుతుందన్నారు.దేశ భవిష్యత్తుకు పునాదులు వేయాలనే ఆలోచన ఎప్పుడో చచ్చిపోయిందని మిగిలిందల్లా అప్పుల ఊబిలో నుండి దేశాన్ని ఎలా రక్షించుకోవాలో ప్రయాస పడటం తప్ప మిగతా చేసేది ఏం లేదన్నారు.దేశ రాజకీయాల్లో చెక్కుచెదరని ముద్ర వేసుకుంటున్నామంటూ ప్రపంచ దేశాలన్నీ పర్యటనలు చేస్తున్న ప్రధానమంత్రికి దేశం లోపల నలిగిపోతున్న మణిపూర్ లాంటి ప్రాంతాన్ని పర్యవేక్షించడానికి మాత్రం మనసు రావడం లేదన్నారు.ఇదేం దేశభక్తి అర్థం కాదు గాని దేశంలో ఉన్న ప్రజలను చట్టాలకు న్యాయస్థానాలకు విరుద్ధంగా మారణాయుధాలను చేత పట్టుకొని చంపుకోమ్మని ప్రేరేపించడం దేనికి సూచనో దేశ ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.నిజమైన దేశభక్తుడు దైవ స్వరూపానికి వ్యతిరేకమైన పనులు ఎట్టి పరిస్థితుల్లో చేయరన్నారు అలాంటప్పుడు ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ప్రతి పని దైవభక్తికి విరుద్ధమైనప్పుడు మా అంత దేశభక్తులు ఈ లోకంలో లేరని గొప్పలు చెప్పుకోవడం దేనికన్నారు.దేశ భవిష్యత్తును కాపాడుకోవడం కోసం బీజేపీ వ్యతిరేక పార్టీలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి ఏకం కావాలన్నారు.ప్రజల సొమ్మును ప్రచారాలకు వాడుకుంటూ జీఎస్టీ సొమ్మును వ్యాపారస్తులకు దోచిపెడుతూ ప్రభుత్వ సొమ్మును కేంద్ర నాయకులు దోచుకుంటూ ఇది దేశ గొప్పతనం అంటూ తెగ డబ్బాలు కొట్టుకుంటున్నారన్నారు.దేశ భవిష్యత్తు పట్ల ప్రజలకు తీవ్రమైన భిన్నభిప్రాయాలు ఉన్నాయని వాటిని ప్రస్తుత భారతదేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ ఏమాత్రం నెరవేర్చలేరని ఎప్పుడో తేలిపోయిందన్నారు.ఒక దఫా ప్రభుత్వాలను కులదొల్చి దేశాన్ని ఏలితే రెండో దఫా జనాల్ని మోసం చేసి దేశాన్ని ఏలాడరున్నారు మూడవ దశ ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకొని గెలిచినట్లు ప్రతిపక్షాలు ఆధారాలతో సహా నిరూపించి దేశ ప్రధాని కుట్రలను బయటపెట్టారన్నారు.దేశ భద్రతకు బాంధవులుగా నిలవాల్సిన నాయకులు భయాందోళనలు కల్పిస్తున్నారన్నారు.దేశ విదేశాలు చెక్కర్లు కొట్టే ప్రధాని మోడీ భారతదేశంలోని భాగమైన మణిపూర్ రాష్ట్రానికి ఎందుకు వెళ్లడం లేదన్నారు.రాజకీయ పార్టీలలోని ముసలి కంకలు రాజ్యాధికారాన్ని బలవంతంగా దోచుకుంటున్నారన్నారు.పార్టీలు మారుతున్న ప్రధాన నాయకులు పగటివేషగాళ్ల వలె అవసరాలను బట్టి రాజకీయరంగులను మారుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రజలు వేసే ఓట్లలో లేని రాజకీయ నాయకుని భవిష్యత్తు మిషన్లలో భద్రంగా పొందుపరచుకుంటూ రాజకీయ అధికారాన్ని బలపరుచుకుంటున్నారన్నారు. యుద్ధాలు మనమే సృష్టించి పక్క దేశాలపై పోరాటాలు చేయాలని విద్వేశాలను రెచ్చగొట్టడం విడ్డూరంగా ఉందన్నారు.దేశ రాజకీయ నాయకులు అందరూ సమర్ధుల అయ్యాక దేశం ఎందుకు ఆగమవుతుందో ప్రజలు ఒక్కసారైనా గమనించాలన్నారు.దేశ ప్రజల ఓట్లకు రక్షణ లేకుండా దేశ భవిష్యత్తుకు భద్రత లేకుండా పోతుండడం నిజాయితీ కలిగిన రాజకీయ నాయకులు ప్రజలకు తేట తెల్లగా తెలియపరచాలన్నారు.ప్రపంచ దేశాలతో పోల్చి చూస్తే భారతదేశ ముఖచిత్రం చిన్నాభిన్నమై పోవడానికి నేటి రాజకీయ నాయకులే కారణమన్నారు.పార్టీలతో సంబంధం లేకుండా దేశాలను కాపాడాల్సింది పోయి దేశాన్ని దోచుకుంటున్నారన్నారు.సామాన్య ప్రజల భవిష్యత్తును అంధకారంలోనికి నెట్టేసి దేశాన్ని పాలిస్తుండడం బాధేస్తుందన్నారు.

**సామాన్యుల వేదనకు సాయం ఎవరు..**

ప్రచారమే మోడీ పాలన ప్రజల సమస్యలకు పరిష్కారం ఎక్కడ?

దేశ రాజకీయాల్లో మళ్లీ వేడి వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ నరేంద్ర మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

**రాహుల్ గాంధీ విమర్శలు..**

“మోడీ గారి పాలనలో దేశం అంబానీ, అదానీల చేతుల్లో బందీ అయింది.రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువత నష్టపోతున్నారు కానీ ప్రధాని గారు కేవలం ప్రచారం మీదనే బతుకుతున్నారు.ప్రతి పౌరుడికి అవకాశాలు ఇవ్వాల్సిన బదులు మతం, విద్వేషం పేరుతో ప్రజలను విడదీయడం మోడీ పాలన లక్ష్యం అయింది.”

**మోడీ పాలనలో సమస్యలు..**

రికార్డు స్థాయిలో నిరుద్యోగం పెరిగింది.

పెద్ద ఎత్తున ధరలు పెరిగాయి.

ప్రజాస్వామ్య సంస్థలు బలహీనపడ్డాయి.

మీడియా, న్యాయ వ్యవస్థ మీద ఒత్తిడి పెరిగింది.

**రాహుల్ గాంధీ వ్యాఖ్య..**

“మోడీ గారి మాటలు చాలా పెద్దవిగా ఉంటాయి, కానీ పనులు మాత్రం కనిపించవు. దేశానికి అవసరమైనది ప్రచార నాయకుడు కాదు, ప్రజా నాయకుడు.”

**విశ్లేషణ:**

రాహుల్ గాంధీ నేరుగా మోడీని టార్గెట్ చేస్తూ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.ప్రజల్లో కూడా ఒక్కటే చర్చ “10 ఏళ్లు ఇచ్చాం, మోడీ పాలనలో మన జీవితం మారిందా?” నాశనమైపోయిందా!.... దేశ ప్రజలందరూ ఏకతాటి మీదకు వచ్చి తేల్చుకోవాలన్నారు.ప్రభుత్వాన్ని విమర్శించడం వలన ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడడం వలన పచ్చి బూతులు తిడుతాము దాడులు చేస్తాము నాశనం చేస్తాము జీవితాలు లేకుండా చేస్తామని దిగజారుడు బతుకుడు బతకడం కన్నా దేశ భవిష్యత్తును నిర్మించడం కోసం ఐక్యవేదికకు సిద్ధం కండని సూచించారు.11 ఏళ్లుగా జై భీమ్ అధినేతగా డాక్టర్ బరిగెల శివ అను నేను ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా జర్నలిజం అనే వృత్తిని జీవ వాయువుల భావిస్తూ దేశ భవిష్యత్తు నిర్మాణం కోసం భారత రాజ్యాంగ రక్షణ కోసం ప్రాణాలకు తెగించి పోరాటం చేస్తున్నానన్నారు.దేశం కోసం ప్రాధేయపడుతున్న దేశం కోసం ప్రయాస పడుతున్న దేశ రక్షణ కోసం నిరంతర పోరాటాలు చేస్తున్న ప్రతి ఒక్కరికి రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా సంపూర్ణ మద్దతును అందించగలమని చెప్పారు.ప్రతి మనిషికి రాజకీయ పార్టీ రాజకీయ నాయకులు అభిమాన వ్యసనంగా మారకూడదన్నారు. సమయాలను బట్టి సొంత నేతలను కూడా విమర్శించే విశ్లేషకులుగా సిద్ధంగా ఉన్నప్పుడే దేశ ప్రగతికి కొత్త పునాదులు వేయగలమని గుర్తెరుగాలన్నారు.

# చలో గచ్చిబౌలి - లిడ్ క్యాప్ భూముల ఆక్రమణలను అడ్డుకుందాం

మొదటి పేజీ తరువాయి



భూములను తిరిగి మాదిగలకు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు కూడా అదే పంథాలో కొనసాగుతున్నారు. గచ్చిబౌలిలోని 5.16 గుంటల భూమిని యూనిట్ మాల్ కోసం వాడుతున్నారు. ఇది మాదిగల వాటా కాదని, మాదిగలకు చెందాల్సిన హక్కులను తాకట్టు పెట్టే ప్రయత్నం” అని మండిపడ్డారు. ఆయన స్పష్టం చేశారు. “గతంలో కరీంనగర్, సిద్దిపేటలో భూములను ఆక్రమించకుండా నేను అడ్డుకున్నాను. ఇప్పుడు కూడా ఎవరు ఆక్రమించినా చివరివరకు పోరాడుతాను. మాదిగలు,ఉపకులాలకు న్యాయం జరుగుతుంది. తెలంగాణలో కూడా‘సాఫ్ట్వేర్ హబ్, చేనేత హబ్’ లాగే లెదర్ హబ్ లను అభివృద్ధి చేసి, మాదిగలకు ఆధునిక పరిశ్రమలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాను” అని పిలుపునిచ్చారు. డా. ఆరేపల్లి రాజేందర్ మాట్లాడుతూ.. “గత రెండు దశాబ్దాలుగా మా ఉద్యమాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎండి ని కలిసినా ఫలితం లేకుండా పోతోంది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా మార్పు లేదు. కాబట్టి మా భూములు మాకు చెందాలనే డిమాండ్ తోనే మేము కదులుతాము. మా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా పరిశ్రమలు, ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. జేఏసీ కన్వీనర్ మొలుగు రాజు, మాదిగ మేధావుల ఫోరం సలహాదారు పల్లెల వీరస్వామి, జేఏసీ ఉపాధ్యక్షులు ఎ. సాయిబాబా,ట్రెజరర్ రాంబాబు, కో కన్వీనర్ జాన్ దర్శనం, ట్రెజరర్ గుమ్మడి సతీష్, విక్కీ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సెక్రటరీ బక్క నరసింహ అడ్వకేట్ మాణిక్యరావు, లెదర్ ఉత్పత్తులుల ప్రెసిడెంట్ చంద్రగిరి సత్యనారాయణ, జమ్మికుంట లెదర్ పార్క్ అధ్యక్షులు రామంచ రాజారామ్, సెక్రటరీ రమేష్, చిట్యాల మొగిలి, జొన్న కొండయ్య, పోలిశెట్టి, వరంగల్ స్టేషన్ ఘనపూర్ ఆర్టిజన్స్ కుమారస్వామి, మహిళలు విజయ,రమ మంచిర్యాల జిల్లా నుండి కల్వల శంకర్, లింగాపూర్ లిడ్ క్యాప్ సొసైటీ అధ్యక్షులు సంతోష్ కుమార్‌తో పాటు మరెందరో మాస్టర్ ట్రైనర్స్, ఆర్టిజన్లు,నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశం రాష్ట్రవ్యాప్తంగా మాదిగల హక్కుల కోసం మరో శక్తివంతమైన ఉద్యమానికి నాంది పలికింది.

# ఉస్మానియాకు సీఎం రేవంత్ రెడ్డి

## ఓయూలో జరిగే సమావేశానికి సీఎంకు ప్రత్యేక ఆహ్వానం

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం,ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి కాశీం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారిని ఆయన నివాసంలో కలిసి ఆగస్ట్ 21 న ఓయూ లో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా రావాలని ఆహ్వానం పలికారు.ఓయూలో 80 కోట్ల వ్యయంతో నిర్మాణమై 1200 మంది విద్యార్థులకు వసతి కల్పించే రెండు హాస్టల్స్ ను ప్రారంభించి,గిరిజన సంక్షేమం శాఖ ఆర్థిక సహాయంతో మరో 300 మంది విద్యార్థులకు వసతి కల్పించే రెండు కొత్త హాస్టల్స్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సీఎం చేతులమీదుగా జరుగనున్నది. ఇప్పటికే ఓయూలో ఉన్న 25 హాస్టళ్లలో 7223 మంది విద్యార్థులకు వసతి ఉండగా సీఎం చేతుల మీదుగా ప్రారంభించే హాస్టల్స్ అదనపు వసతిని సమకూర్చనున్నాయి. ఇదే కార్యక్రమంలో దాదాపు 10 కోట్ల నిధులతో డిజిటల్ లైబ్రరీ రీడింగ్ రూం పనులకు కూడా సీఎం ప్రారంభించనున్నారు. అదే రోజు ఓయూలో ఉన్న టాగూర్ ఆడిటోరియంలో వెయ్యి మంది ప్రొఫెసర్లను, విద్యార్థులను ఉద్దేశించి “ తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు ప్రభుత్వ ప్రణాళిక” అనే విషయం మీద సీఎం ప్రసంగించనున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొంటారు.ఇరవై ఏళ్ల కాలంలో ఓయూలోకి ముఖ్యమంత్రి హోదాలో వచ్చి ప్రసంగించనున్న తొలి సీఎం రేవంత్ రెడ్డి గారేనని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో “సీఎం రీసెర్చ్ ఫెలో షిప్ “ తో పాటు విదేశీ పర్యటనకు వెళ్లే విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించే పథకాన్ని సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నామని వీసీ తెలిపారు.

# పోగొట్టుకున్న ఐఫోన్ అప్పగింత : సీ.ఐ మచ్చ శివకుమార్




జై భీమ్ న్యూస్ హన్మకొండ

హనుమకొండ నక్కలగుట్టకు చెందిన ఇందిరా అనే మహిళ షాపింగ్ నిమిత్తం హనుమకొండ చౌరస్తా దగ్గర,ఆమె తన లక్ష 30 వేల రూపాయల విలువగల ఐఫోన్ ని పోగొట్టుకున్నది ఆమె సి.ఈ.ఐ. ఆర్,పోటోలో నమోదు చేయడమే కాకుండా వెంటనే పోలీసులకి ఫిర్యాదు చేయగా, హనుమకొండ పోలీస్ వారు వెంటనే స్పందించి అట్టి ఫోన్‌ని గుర్తించి ఆమెకు అప్పగించడం జరిగినది ఫోన్ ని గుర్తించి అప్పగించడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్ పార్టీ సిబ్బంది అశోక్, రావుఫ్ లను సి.ఐ అభినందించారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ట్రాఫిక్ పోలీసులు చర్యలు



జై భీమ్ న్యూస్ వరంగల్

వరంగల్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. వరంగల్ లేబర్ కాలనీ..తెలంగాణ జంక్షన్‌లో సీ.ఐ కే. సుజాత ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై జరిమానాలు, అవసరమైతే కోర్ట్ లో హాజరు పరిచి జైలు శిక్ష కూడా విధించేలా చూస్తామని సీఐ సుజాత హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి అని సీ.ఐ తెలిపారు. నిబంధనలు పాటించని వారు కఠిన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని పోలీసులు స్పష్టం చేశారు.

# “ప్రజల ఆశయాలకు ప్రతిరూపం - హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు”




హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

ప్రజల కోసం పుట్టి,ప్రజల కోసం నడిచిన ప్రతి అడుగు చరిత్రలో నిలిచిపోతుంది. అలాంటి అరుదైన నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి. ఆమె జీవితం ఒక ప్రజాసేవ పాఠశాల లాంటిది. పదవుల కోసం కాకుండా, ప్రజల హక్కుల కోసం తన స్వరాన్ని వినిపించిన నాయకురాలు. ప్రజల మధ్యకే వెళ్ళి, వారి సమస్యలు విని,వాటిని పరిష్కరించే వరకు వెనుదిరగని సంకల్పం ఆమె వ్యక్తిత్వానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. అన్యాయానికి ఎదురు నిలిచే ధైర్యం, బలహీన వర్గాలకు అండగా నిలిచే ఆత్మస్థైర్యం, సమాజానికి మార్గదర్శకత్వం చూపించే దూరదృష్టి ఇవన్నీ కలిసినప్పుడే ఒక అసలైన నాయకత్వం ఉద్భవిస్తుంది. ఆ స్ఫూర్తిదాయకమైన రూపమే హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి. ఆమె పుట్టినరోజు సందర్భంగా జై భీమ్ న్యూస్ తరపున, “ప్రజల కోసం పుట్టిన నాయకురాలు,సమాజానికి ఆశాకిరణం,భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలిచే హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు” అని తెలియజేస్తున్నాం. ప్రజల ఆశీస్సులు,అంబేద్కర్ ఆశయాల శక్తి, భగవంతుని దీవెనలతో ఆమె మరింత బలంగా,మరింత ప్రజానురాగిగా నిలిచి ప్రజాసేవలో అజరామర చరిత్ర సృష్టించాలని కోరుకుంటున్నాం.

# తెలంగాణ సీఎస్ రేసు హాట్ టాపిక్

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

ప్రస్తుత చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు ఈ నెలాఖరుతో రిటైర్ కానున్నారు.దీంతో కొత్త సీఎస్ ఎంపికపై రాష్ట్రంలో చర్చలు జోరందుకున్నాయి. 1991 బ్యాచ్‌లో రామకృష్ణారావు, అర్వింద్ కుమార్ మాత్రమే ఉండగా, అర్వింద్ కుమార్ 2026 అక్టోబర్‌లో రిటైర్ అవనున్నారు. 1992 బ్యాచ్‌లో ముగ్గురు ఐఏఎస్ అధికారులు పోటీలో ఉన్నారు. జయేష్ రంజన్ - 2027 సెప్టెంబర్ రిటైర్మెంట్ సంజయ్ జాజు 2029 ఏప్రిల్ రిటైర్మెంట్ (డిల్లీ అనుభవం "పిలిస్తే వస్తా" అన్న సిద్ధత) వికాస్ రాజ్ 2028 మార్చ్ రిటైర్మెంట్ ఎక్కువ సర్వీస్,మంచి అనుభవం ఉన్న సంజయ్ జాజు పేరు బలంగా వినిపిస్తోంది. అయితే "చల్తీ కా నామ్ గాడీ"లా సర్దుకుపోతారా అన్నది ఇంకా స్పష్టత లేదు. చివరి నిర్ణయం సీఎం రేవంత్ రెడ్డి చేతుల్లోనే ఉంది.

# డీజీపీ పోస్టుకు అభ్యర్థుల జాబితా

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)




ప్రభుత్వం యూపీఎస్సీకి పంపిన అభ్యర్థుల జాబితాలో ఈ ఐపీఎస్ అధికారులు ఉన్నారు.

1.సి.వి. ఆనంద్ ప్రస్తుతం హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు.

2.బి. శివధర్ రెడ్డి ప్రస్తుతం డీజీ (ఇంటెలిజెన్స్)గా పనిచేస్తున్నారు.

3.రవి గుప్తా ప్రస్తుతం హెూం డిపార్ట్‌మెంట్‌లో ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు

4.డాక్టర్ జితేందర్ ప్రస్తుతం డీజీపీగా పనిచేస్తున్నారు.

5.శిఖా గోయెల్ ప్రస్తుతం డీజీపీ (సీ.ఐ.డి., మహిళా భద్రత, సైబర్ సెక్యూరిటీ)గా పనిచేస్తున్నారు.

6.సౌమ్య మిశ్రా ప్రస్తుతం డీజీపీ (జైళ్ల శాఖ డైరెక్టర్)గా పనిచేస్తున్నారు.

7.కొత్తకోట శ్రీనివాస రెడ్డి ఆగస్టు 31 రిటైర్మెంట్ కానున్నారు.

ఈ జాబితా యూపీఎస్సీకి పంపబడినప్పటికీ, స్పెల్లింగ్ లోపాల కారణంగా యూపీఎస్సీ ఈ జాబితాను తిరస్కరించింది. ప్రభుత్వం ఈ లోపాలను సరిచేసి,తిరిగి యూపీఎస్సీకి పంపించేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుత డీజీపీ డా.జితేందర్ సెప్టెంబర్‌లో పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో, ప్రభుత్వం యూపీఎస్సీకి పంపిన అభ్యర్థుల జాబితాను పరిశీలించి,తుది అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియలో ప్రభుత్వ విధానాలు, అధికారుల సేవా కాలం, నైపుణ్యాలు,విశ్లేషణాత్మకత వంటి అంశాలు ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటారు. ప్రస్తుతం, సి.వి.ఆనంద్ మరియు బి.శివధర్ రెడ్డి వంటి సీనియర్ ఐపీఎస్ అధికారులు ఈ పోటీలో ముందంజలో ఉన్నారు.అయితే,యూపీఎస్సీ తిరస్కరించిన జాబితాను సరిచేసి,తిరిగి పంపించాల్సిన అవసరం ఉంది.ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు తుది అభ్యర్థుల ఎంపికపై స్పష్టత రావడం లేదు.

## భూభారతి చట్టంలో భూమి రిజిస్ట్రేషన్‌లో సర్వే మ్యాప్ తప్పనిసరితో సర్వేయార్ల సేవలు తప్పనిసరి

**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

జై భీమ్ న్యూస్ హైదరాబాద్



ఈ నెల 18 నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్ల రెండవ విడత శిక్షణ ప్రారంభం. అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి అందుబాటులోకి సర్వేయర్ల సేవలు తెలంగాణలో భూసమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చింది. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసింది. కాబట్టి ఇందుకు అవసరమైన లైసెన్స్ డ్ సర్వేయర్ల సేవలను అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి అందుబాటులోకి తీసుకువస్తాం లైసెన్స్ డ్ సర్వేయర్ల నియామకం పై ఆదివారం అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఇప్పటికే మొదటి విడత సర్వేయర్ల శిక్షణ పూర్తయింది. రెండవ విడత శిక్షణ ఈనెల 18 నుంచి 23 జిల్లా కేంద్రాల్లో శిక్షణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు 18వ తేదీ ఉదయం 10 గంటల లోపు ఆయా జిల్లాల్లో సర్వే విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ కు రిపోర్ట్ చేయాలి. మే 26 నుంచి జూలై 26 వరకు 50 పనిదినాల్లో ఆయా జిల్లా కేంద్రాల్లో ఏడు వేల మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. గత నెల 28, 29 తేదీల్లో జెఎన్‌టియు ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించి ఫలితాలు ప్రకటించాము. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 40 రోజుల పాటు అప్రెంటిస్ శిక్షణను కూడా ప్రారంభించాము. వీరికి లైసెన్స్ జారీ చేయడం జరుగుతుంది. గత పదేళ్ళలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన సర్వే విభాగాన్ని మరింత బలోపేతం చేసి రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందిస్తాం.

## సిద్దిపేట పట్టణంలో పలు శుభాకార్యలకు హాజరైన సిద్దిపేట నియోజిక కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ

జై భీమ్ న్యూస్ సిద్దిపేట



సిద్దిపేట పట్టణంలో సిద్దిపేట రూరల్ మండల నవతెలంగాణ విలేఖరి రాజు సోదరుని వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ సిద్దిపేట నియోజిక కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ .అలాగే సిద్దిపేట పట్టణం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీసీ సెల్ నాయకులు సీత బాలు నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకంక్షాలు తెల్పిన గౌరవ సిద్దిపేట నియోజిక ఇంచార్జ్ పూజల హరికృష్ణ. వారి వెంట ప్రజా ప్రతినిధులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,పూజల గోపిక్రిష్ణ,వాహబ్,,గుర్రం అంజిరెడ్డి,శ్రీనివాస్,మేరుగు రాజు, ఎన్.ఎస్.యూ. ఐ జిల్లా అధ్యక్షులు అజమాత్,ఎర్ర మహేందర్, మహిపాల్ రెడ్డి,అశోక్,జనార్ధన్ రెడ్డి,,ప్రవీణ్, రాజేష్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సైన్స్ కాంగ్రెస్‌లో కీలక సందేశాలు ఇవ్వనున్న ఫార్మసీ ఆచార్యులు

**సైన్స్ కాంగ్రెస్ ఫార్మసీ విభాగంలో కీలక సదస్సులు కేయూ పార్మసీ డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, ఆచార్య జానాపరెడ్డి కృష్ణవేణి ప్రిన్సిపాల్ అండ్ ఎడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ, సీనియర్ ప్రొఫెసర్ వై నరసింహ రెడ్డి**

కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-



కాకతీయ యూనివర్సిటీలో ఆగస్టు 19, 20 21 తేదీల్లో నిర్వహించనున్న ప్రతిష్టాత్మకమైన తెలంగాణ సైన్స్ కాం గ్రెస్లో భాగంగా కేయూ పార్మసీ కళాశాల ఆడిటోరియంలో పార్మసీ రంగంలో వస్తున్న కీలక మార్పులు,పరిణామాలపై సదస్సులు, విస్తృత ఉపన్యాసాలు నిర్వహిస్తామని కేయూ ఫార్మసీ విభాగం డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, కేయూ ఫార్మసీ ప్రిన్సిపాల్ జానపరెడ్డి కృష్ణవేణి, సీనియర్ ప్రొఫెసర్ వై. నర్సింహారెడ్డిలు తెలిపారు. ఆగస్టు 19న మొదటి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 2.45 గంటల వరకు వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల గైనకాలజీ విభాగాధిపతి, సీనియర్ గైనకాలజిస్ట్ ప్రొఫెసర్ రామా సరళాదేవి హాజరై పి సి ఓ డి అండాశయంలో నీటి బుడగలు గర్భాకోశ క్యాన్సర్ రాకుండా ముందస్తు చర్యలు- స్కానింగ్లపై కీలక ఉపన్యాసం చేస్తారు. అలాగేమధ్యాహ్నం 2 గంటల నుంచి యూఎస్ఏలోని టెక్సాస్ యూనివర్సిటీ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ డి.సాంబరెడ్డి స్టెరాయిడ్స్ పనితీరు వాటి దుష్ప్రలితాలపై కీలక ప్రసంగం చేస్తారు. తర్వాత ఓరల్ ప్రజెంటేషన్లు ఉంటాయని తెలిపారు. ఆగస్టు 20న రెండో రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 2.30 గంటల వరకు ములుగు ప్రభుత్వ మెడికల్ కళాశాల హెచ్వడీ ప్రొఫెసర్ వి.చంద్రశేఖర్ హాజరై లంగీవీటి అండ్ సస్టైనబుల్ హెల్త్ అనే అంశంపై విస్తృత ఉపన్యాసం చేస్తారు. హైదరాబాద్ బిట్స్ పిలానీ ప్రొఫెసర్ నితీశ్ గుప్తా మధ్యాహ్నం 2.30 గంటల నుంచిసాయంత్రం 3 గంటల వరకు వివిధ రకాల ఇన్ఫెక్షన్లు వాటి చికిత్స అనే అంశంపై ప్రసంగిస్తారు. అలాగే మధ్యాహ్నం 3.45 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు ఐ.ఐ.సీ.టీ హెదరాబాద్ సీనియర్సైంటిస్టు ప్రొఫెసర్ లింగయ్య నాగరపు హాజరై ఇండియన్ ఫార్మవిజన్ ఇన్నోవేషన్ అనే అంశంపై ప్రసంగిస్తారని తెలిపారు. అలాగే హైదరాబాద్లోని పల్స్ ఫార్మస్యూటికల్ సైంటిస్టు, కేయూ రిటైర్డు ఫార్మసీ ప్రొఫెసర్ రాంబాబు దేవరాజు హాజరై భవిష్యత్లో కొత్త ఔషదాల కనుగొనడం ఏలా అనే అంశంపై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ మూడు రోజులు తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ సదస్సులకు పార్మసీ విభాగంలో అన్ని ఏర్పాట్లుపూర్తి చేశారు. అకాడమిక్ పరంగా, రిసెర్చ్ పరంగా స్కాలర్లకు, ఫార్మాడీ విద్యార్థులకు, ఫార్మసీ విద్యార్థులకు సదస్సు ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు.ప్రొఫెసర్ గాదె సమ్మయ్య డీన్, ఫార్మసీ విభాగం, జానప రెడ్డి కృష్ణవేణి ప్రిన్సిపాల్ అండ్ హెడ్ ఆఫ్ ది ఫార్మసీ , సీనియర్ ప్రొఫెసర్ వై నరసింహ రెడ్డి కాకతీయ యూనివర్సిటీ వరంగల్ తెలిపారు.

# లీగల్ సెల్ సర్వీస్లను బలోపేతం చేయాలి







**హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్లు గౌరవ అతిధులకు సగౌరవంగా ఆహ్వానం పలికిన జిల్లా కలెక్టర్లు**

హనుమకొండ జై భీమ్ న్యూస్ :-

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మీడియేషన్ ట్రైనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుటకు నగరానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జస్టిస్ పి. సం కొషి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మెడిటేషన్ ఆర్బిట్రేషన్ గవర్నర్స్ బోర్డ్ సభ్యులు జస్టిస్ జె. శ్రీనివాసరావును ఆదివారం హన్మకొండ ఆర్ అండ్ బి అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేసిన హనుమకొండ ,వరంగల్ జిల్లా కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద.

# పరిగిలో కుక్కల స్వైర విహారం..

## ప్రభుత్వ ఆసుపత్రిలో దొరకని మెడిసిన్

వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో ఒకే రోజు 17 మందిని కరిచిన కుక్క, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా కుక్క కాటుకు సంబంధించిన మెడిసిన్ లేకపోవడంతో, వైద్యులు తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా మెడిసిన్ లేకపోవడంతో, అయోమయంలో బాధితులు గత 45 రోజులుగా కుక్క కాటు కేసులు పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినా కూడా తగిన మెడిసిన్ లేకపోవడం అనేది ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుంది. మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి భాస్కర్ తాహిర్ అలీ జాక్ రవికుమార్ పరిగి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, వైద్యులను అడుగగా తమ దగ్గర కుక్కకాటుకు తగిన మందు లేదని తెలియజేశారు. పై అధికారులకు ఫోన్లో సంప్రదించగా.. వారు నిర్లక్ష్యంగా స్పందించారని వారు తెలిపారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికీ కూడా తగు చర్యలు తీసుకోకపోవడం లేదని బాధితులు వాపోయారు.









జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# గౌడ ప్రతిష్టకు గౌరవం తేవాలి

**సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి**
**నిలువెత్తు పోరాటాలకు నిదర్శనమైన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్**
**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించండి**
**బీసీలు రాబోయే ఎన్నికల్లో పాపన్న గౌడ్ ను ఆదర్శంగా తీసుకోని, గ్రామాలలో బీసీల జెండా ఎగురవేయాలి**
**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను గౌడ కులస్థులు, ఇతర బహుజన కులస్థులతో కలిసి గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించి, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆయా జిల్లాల కలెక్టర్ల కార్యాలయంలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు నిర్వహించబోయే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలకు పెద్ద ఎత్తున హాజరై, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసత్వాన్ని బలంగా నిరూపించాలని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడిన పోరాట యోధుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరులంతా ఏకమై రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన వాదాన్ని గెలిపించుకోవాలని ఆయన కోరారు. అలాగే గ్రామ దేవతల గుళ్ళ నిర్మాణంతోనే బహుజనులు ఏకమవుతారని భావించి, ఆనాడే గ్రామదేవతల గుళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టి బహుజన రాజ్యాధికారాన్ని చేజిక్కించుకున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆలోచన విధానాన్ని ప్రస్తుతం మన బహుజనులు అనుసరిస్తున్నారని, త్వరలోనే బహుజన రాజ్యం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేలా బహుజనులంతా ముందుకు రావాలని ఆయన కోరారు. అలాగే సోమవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో రాష్ట్ర



ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ ఉత్సవాలకు గౌడ సోదరులు, బహుజనులంతా అధిక సంఖ్యలో రావాలని వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు.

# రాజీ మార్గమే రాజా మార్గం







**మధ్యవర్తిత్వం అనేది కక్షిదారులు ఐచ్ఛికంగా సహకరించుకొని వివాదాలను పరిష్కరించుకొనే ఒక ప్రక్రియ హైకోర్టు న్యాయమూర్తి మరియు ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి. సామ్ కోషి**

**జై భీమ్ న్యూస్ హనుమకొండ**

మధ్యవర్తిత్వం ద్వారా కోర్టుల లోని కేసులను గణనీయంగా తగ్గియాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పి.సామ్ కోషి పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ మరియు మహబూబాబాద్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవా సంస్థలు గుర్తించిన మధ్యవర్తిత్వం యొక్క భావన మరియు సాంకేతికతల పై సాధికారత పొందిన న్యాయవాదులకు "40" గంటల శిక్షణా కార్యక్రమం యొక్క వివరణ కార్యక్రమంలో హైకోర్టు జస్టిస్ పాల్గొన్నారు. సుబేదారిలోని డి.సి.సి. బ్యాంక్‌లో జస్టిస్ పి. సామ్ కోషి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ కార్యనిర్వాహక చైర్మన్ మాట్లాడుతూ "మధ్యవర్తిత్వం ప్రపంచీకరించబడిందని, మధ్యవర్తిత్వం కోర్టుల భారాన్ని చాలా వరకు తగ్గిస్తుందని వ్యక్తం చేశారు. శిక్షణ పొందిన మధ్యవర్తులు వారి అపారమైన అనుభవంతో న్యాయవాదులను మధ్యవర్తిగా మెలకువలు నేర్పుతారని సూచించారు. మధ్యవర్తిత్వం మొత్తం చట్టపరమైన ప్రక్రియ ద్వారా వెళ్ళకుండానే పార్టీల వివాదాలను పరిష్కరించడానికి అవకాశాలను అందిస్తుంది. కార్పొరేట్లు, వ్యాపారాలు, కంపెనీలు మొదలైనవన్నీ వారి వివాదాల పరిష్కారం కోసం మధ్యవర్తిత్వాన్ని ఆశ్రయిస్తున్నారు అని తెలిపారు. మధ్యవర్తిత్వం మరియు రాజీ అనేది రెండు పార్టీల మధ్య వివాదాన్ని పరిష్కరించడానికి సమర్ధవంతమైన సాధనం, ఇరువైపుల నుండి ఎటువంటి బాహ్య ఒత్తిళ్లు లేకుండా వారి వివాదాలను పరిష్కరించుకోవడానికి వారికి ఒక వేదికను అందిస్తుంది. అని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుంది మరియు వారి మధ్య శాంతి మరియు సామరస్యాన్ని తెస్తుంది. ఇది కక్షిదారులకు చాలా ప్రయోజనం చేకూరుస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో మధ్యవర్తిత్వం వేగంగా అభివృద్ధి చెందడానికి ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు సేవలను అందించాలని సూచించారు. ఈ 40 గంటల శిక్షణ కార్యక్రమాన్ని న్యాయవాదులు సద్వినియోగపరచుకొని, మెళకువలు నేర్చుకొని కోర్టులలోని కేసుల కక్షిదారులను మధ్యవర్తిత్వం ద్వారా రాజీ కుదుర్చుకునే విధంగా ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జే శ్రీనివాసరావు మాట్లాడుతూ " కక్షిదారులు తమంతట తామే వాళ్ల కోపతాపాలను వదిలిపెట్టుకొని, సమస్యలను పరిష్కరించే విధంగా మధ్యవర్తిత్వం పనిచేస్తుందని తెలిపారు. మధ్యవర్తిత్వం అత్యధిక వివాదాలను పరిష్కరించుకోవడానికి సహాయపడుతుంది అని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా వాణిజ్య సంబంధాలు, వ్యక్తిగత సంబంధాలు చెడిపోకుండా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, డాక్టర్ బి పట్టాభిరామా రావు ఇతర జిల్లా న్యాయమూర్తులు నారాయణ బాబు, మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, బార్ కౌన్సిల్ మెంబర్లు, దుస్స.జనార్ధన్, బైరపాక జయాకర్,వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస సుధీర్, పులి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన ఇద్దరమ్మాయిలు తల్లిదండ్రులకు అప్పగించిన కాజీపేట జి ఆర్ పి పోలీసులు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఈనెల 17న ఉదయం 10 గంటల 15 నిమిషాలకు ట్రైన్ నెంబర్ 12591 గోరక్పూర్ టు యశ్వంతపూర్ వెళ్ళుచున్న గోరక్ పూర్ ఎక్స్ప్రెస్ నందు చాందిని (15), ఆదిత్య (10), ఇద్దరమ్మాయిలు కలిసి వారి తల్లితో ట్రైన్లో వస్తుండగా రామగుండం వద్దకు రాగానే వారి తల్లికి వాంతులు కాగా వారి తల్లి ట్రైను నుండి రామగుండం నందు దిగగా ట్రైను బయలుదేరి వెళ్లపోయింది. ట్రైన్ లోనే ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు .ఇట్టి విషయం గురించి వారి తల్లి హెడ్ కానిస్టేబుల్ తిరుపతి జీఆర్పీ రామగుండం కు సమాచారం అందించగా, జి ఆర్ పి రామగుండం పోలీస్ వారు ఎం అభినవ్ జి ఆర్ పి ఎస్సై కాజీపేటకి సమాచారం అందించారు. వెంటనే ఎం అభినవ్ ఎస్సై గారు డ్యూటీలో ఉన్న సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఓంకార్ మరియు కానిస్టేబుల్స్ రాఘవేందర్, రాజులు తెలియజేయగా వారు వెంటనే గోరఖ్పూర్ ట్రైను కాజీపేటకు రాగానే ట్రైను లో వెతికి వారిని పట్టుకొని వారి తల్లికి సమాచారం అందించగా వారి తల్లి జి ఆర్ పి కాజీపేట పోలీస్ స్టేషన్కు రాగా ఇద్దరు అమ్మాయిలను వారి తల్లికి అప్పగించడం జరిగింది.



# హరీశ్ రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



కాళేశ్వరం ప్రాజెక్టుపైన మాజీ మంత్రి హరీశ్ రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం చేసింది మీరు కాదా..? అని ఆయన ప్రశ్నించారు. ఆనాడే తమ్మిడిహట్టి దగ్గర బ్యారేజ్ కట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా.. అని నిలదీశారు. ఆయన ఇవాళ(ఆదివారం) మీడియాతో మాట్లాడారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మేడిగడ్డ కూలిందని హరీష్ రావుకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మేడిగడ్డలో నీళ్లు నిల్వ చేయవద్దని చెప్పిందని పేర్కొన్నారు. కాళేశ్వరం కట్టింది మీ హయాంలోనే.. కూలింది కూడా మీ హయాంలోనే అని ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు బాంబులు పెట్టారని, కుట్ర చేశారని హరీష్ రావు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ముందు మీరు మీ పార్టీని చక్కదిద్దుకోవాలని సూచించారు. ఎప్పుడు నీళ్లు నింపాలో, ఎప్పుడు వదలాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసని చెప్పుకొచ్చారు. మీ అవినీతి అక్రమాల వల్లనే కాళేశ్వరం కూలిందని ఆరోపించారు. కాళేశ్వరం తెలంగాణకు గుది బండలా మారిందన్నారు. మేడిగడ్డలో నీళ్లు నిల్వచేసి ఆ బ్యారేజ్ కొట్టుకుపోయి తమ ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలని హరీష్ రావు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. తాము అన్ని ప్రాజెక్టులు నింపుతాం.. రైతులకు నీళ్లు ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. హరీష్ రావు బురద రాజకీయాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# దొంగ ఓట్లు సృష్టిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి,ఎలక్షన్ కమిషన్

**మండల అధ్యక్షుడు కమలాపూరం రమేష్**
**మోడీ ఎలక్షన్ కమిషన్ రాజీనామా చేయాలని డిమాండ్**
**పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**



**ఆత్మకూర్ జై భీమ్ న్యూస్:-**

దేశ ఎన్నికల సంఘం బీజేపీ కనుసన్నల్లో నడుస్తూ,దొంగ ఓట్లు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తూ దెబ్బతీస్తోందిని కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. ఏఐసిసి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషన్ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ సెంటర్ వద్ద కొవ్వొత్తులతో నిరసన చేసి పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేశారు.అనంతరం కమలాపురం రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న ఎలక్షన్ కమిషన్కు బిజెపి ప్రభుత్వానికి దేశ ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పోరాటం దేశ ప్రజల హక్కును కాపాడటం కోసమని ఓటు హక్కు హరించిన బీజేపీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో ఈసీ బీజేపీ ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేసింద డూప్లికేట్ ఓట్లను సృష్టించి తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమేనని రాహుల్ గాంధీ నిరూపించారు.ప్రశ్నించే గళాలను బీజేపీ ప్రభుత్వం అరెస్ట్ చేయడం హేయమైన చర్యఅని మండిపడ్డారు.ప్రజలు ఇప్పటికైనా వివేకులై ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మార్త సుమలత రజినీకర్, జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్, ఫ్యాక్స్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్యు కుమారస్వామి, లింగయ్య, రాజు,ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పిట్టల రాజకుమార్, శివ, కరీం, వెల్దే వెంకన్న, శ్యామ్, ప్రసాద్, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.....

# జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ





**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి.సాంబశివరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు చెన్నారావుపేట, ఖానాపూర్ లలో పర్యటించి వర్షాకాలంలో వచ్చు వ్యాధులు మలేరియా, ఫైలేరియా, చికెన్ గునియా, మెదడు వాపు, డెంగ్యూ, తీవ్రమైన నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, హెపటైటిస్, టైఫాయిడ్ మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ వేడిచేసి చల్లార్చిన నీటిని, వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఎవరికైనా ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురైన వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగిన పరీక్షలు చికిత్సలు చేయించుకోవాలని కోరినారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కి ఎలాంటి సెలవులు లేవని తెలిపినారు. ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించి ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అందించవలసిన సేవలను అందిస్తూ ఉండాలని, వారు హెడ్ క్వార్టర్స్ నుండి ఎక్కడికి వెళ్లరాదని, ఎవరైనా విధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే వారిపైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెన్నారావుపేటలో సిబ్బంది భోజనాల సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాళం వేసినట్లు తన దృష్టికి వచ్చింది ఇలాంటివి పునరావృతం అయితే వారి జీతాలు నిలిపివేస్తూ పై అధికారులకు తెలియజేస్తామని హెచ్చరించారు. జిల్లాలో ప్రతి ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది క్రమము తప్పకుండా సమయపాలన పాటిస్తూ ఉద్యోగ ధర్మం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది సీసీ నాగరాజు పాల్గొన్నారు.

# టెక్స్టైల్ పార్కు నిర్మాణాన్ని వేగవంతం చేయాలి





**జై భీమ్ న్యూస్ వరంగల్**

గీసుగొండ మండలంలోని శాయంపేట హవెలి గ్రామంలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ (కే. యం.టి.పి) ను ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ కే శశాంక ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో నిర్మిస్తున్న వరద కాలువ నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆర్ ఓ ప్లాంట్ ను, నిర్మిస్తున్న ఆర్ ఓ బి ను ఆయన సందర్శించి వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వస్త్రా పరిశ్రమలోని గణేశా, ఈకోటెక్ పరిశ్రమలను సందర్శించి నిర్వహిస్తున్న ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం అధికారులతో వరద కాల్వ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 160 కోట్ల రూపాయలు మంజూరు చేయగా పనుల పురోగతిపై సమీక్షించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో ఎన్ని పరిశ్రమలు ఏర్పడ్డాయని, వాటి పనులు ఎంతవరకు వచ్చాయని అధికారులతో సమీక్షించి, నిర్దేశిత గడువులోగా ఆయా పరిశ్రమలు పూర్తిస్థాయిలో నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో టీ.జీ.ఐ.ఐ.సి జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి నాయక్, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్ వెంకటేశ్వర్లు, ఎస్.ఈ రాంప్రసాద్,ఈ.ఈ సునీత, తహసిల్దార్ రియాజుద్దీన్, ఎన్.ఐ.టి ప్రొఫెసర్ వంశీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ 'ఓజీ' నుంచి ప్రియాంక అరుల్ మోహన్ లుక్ విడుదల

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ఓజీ' నుంచి ఓ కీలక అప్డేట్ వచ్చింది. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్ను శనివారం చిత్ర బృందం అధికారికంగా విడుదల చేసింది. ఈ చిత్రంలో ఆమె 'కన్మణి' అనే పాత్రలో కనిపించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ పోస్టర్కు అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. 'రన్ రాజా రన్', 'సాహొూ' చిత్రాల ఫేమ్ సుజీత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ కల్యాణ్ను మునుపెన్నడూ చూడని శక్తివంతమైన గ్యాంగ్స్టర్ పాత్రలో చూపించబోతున్నారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ 'ఓజాస్ గంభీర' అనే పాత్రలో నటిస్తుండగా, ఆయన సరసన ప్రియాంక అరుల్ మోహన్ నటిస్తున్నారు. తాజా పోస్టర్తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్టైన్మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. భారీ తారాగణంతో, ఉన్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.





## మడిపల్లి గ్రామంలో అట్టహాసంగా బోనాల సంబరాలు

**పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజిని కుమార్**



**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

శ్రావణమాసంలో ప్రజలంతా పోచమ్మ తల్లి బోనాల సంబరాలలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. హాసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో బోనాల జాతర జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజని కుమార్ పోచమ్మ తల్లి దేవాలయంలో పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక గౌరవం దక్కిందని అన్నారు. బోనాలను రాష్ట్ర ప్రత్యేక పండుగగా ప్రకటించి, ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. గ్రామ దేవతల చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆనవాయితీగా బోనాల కార్యక్రమాన్ని జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ బుర్ర రంజిత్, బుర్ర రాజు, గడ్డం బాల కిషన్, కాందారి రమేష్, ఎలగొండ తిరుపతి, గ్రామ ప్రజలు, రఘు గౌరయ్య, ఉమా సాగర్, సుకన్య అనిల్, సమ్మక్క చేరాలు, సౌమ్య, భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీదేవి, రాఘవేంద్రరావు వల్లే ఆ సినిమా హిట్టయింది: నాగార్జున



తన సినీ ప్రస్థానంలో మైలురాయిగా నిలిచిన 'ఆఖరి పోరాటం' సినిమాపై అగ్ర నటుడు అక్కినేని నాగార్జున ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఆ భారీ విజయం సాధించిన చిత్రంలో తానొక బొమ్మలా మాత్రమే ఉన్నానని, అసలు విజయం దర్శకుడు రాఘవేంద్రరావు, నటి శ్రీదేవిలకే దక్కుతుందని చెప్పారు. నటుడు జగపతి బాబు హోస్ట్గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోలో పాల్గొన్న నాగార్జున, తన కెరీర్ ఆరంభంలోని అనేక సంగతులను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కమర్షియల్ చిత్రాల్లో 'ఆఖరి పోరాటం' నాకు పెద్ద విజయాన్ని అందించింది. కానీ నిజం చెప్పాలంటే ఆ సినిమాలో నేను చేసింది ఏమీ లేదు. దర్శకుడు రాఘవేంద్రరావు, శ్రీదేవికే క్రెడిట్ దక్కుతుంది" అని నాగార్జున తన అనుభవాన్ని పంచుకున్నారు. కెరీర్ తొలినాళ్లలో తనను ప్రేక్షకులు 'నాగేశ్వరరావు గారి అబ్బాయి'గానే చూసేవారని, అయితే 'మజ్ను' చిత్రం తర్వాతే తనలోని నటుడిని గుర్తించారని ఆయన తెలిపారు. ఇదే కార్యక్రమంలో 'గీతాంజలి' సినిమా అవకాశం ఎలా వచ్చిందో కూడా నాగార్జున వివరించారు. "మణిరత్నం తీసిన 'మౌనరాగం' చూసి ఆయన దర్శకత్వంలో నటించాలని బలంగా అనుకున్నా. ఆయన ఎక్కడ వాకింగ్కు వెళతారో తెలుసుకుని, దాదాపు నెల రోజుల పాటు ఆయన వెంటపడ్డాను. మొదట ఆ కథను తమిళంలో తీయాలని ఆయన అనుకున్నారు. కానీ, నేను పట్టుబట్టి తెలుగులో తీయమని ఒప్పించాను. అలా 'గీతాంజలి' నాకు మరపురాని హిట్గా నిలిచింది" అని వెల్లడించారు. తాను నటుడిగా మారడానికి నాగార్జున ప్రోత్సాహమే కారణమని జగపతి బాబు ఇదే షోలో తెలిపారు. నాగార్జున, జగపతి బాబుల మధ్య జరిగిన ఈ సరదా సంభాషణ ప్రస్తుతం 'జీ 5' ఓటీటీ ప్లాట్ఫామ్లో ప్రసారం అవుతోంది.